తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వడమాలపేటకు స్వచ్ఛ పాఠశాల అవార్డు

వడమాలపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త:



వడమాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వచ్ఛ పాఠశాల అవార్డుకు ఎంపికైంది. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వేలో తిరుపతి జిల్లాలో ఉత్తమమైన ఐదు పాఠశాలలను ఎంపిక చేశారు. అందులో వడమాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైంది. ఈ అవార్డును తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ నవనీతంకు అందజేశారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి సహకరిస్తున్న ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల పారిశుధ్య కార్మికులను కరుణ నవనీతం అభినందించారు.

## సత్యాత్మతీర్థస్వామికి పెద్దమర్యాద

తిరుమల, అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:



ఉడిపి మఠం పీఠాధిపతి 1008 సత్యాత్మతీర్థ స్వామికి బుధవారం ఉదయం ఆలయ సాంప్రదాయాలతో టిటిడి ఈఓఅనిల్ కుమార్ సింఘాల్, డిప్యూటీ ఈఓ పి.హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ అర్చకులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలుగు తమ్ముళ్ళు
# అదృష్టం పరీక్షించుకోవాల్సిందే!?

ప్రభాతవార్త-తిరుపతి:
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంతజిల్లాలో పార్టీకోసం దశాబ్ధాల తరబడి కష్టపడుతున్న తెలుగు తమ్ముళ్ళు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే సమయం ఆసన్నమైంది. ఇక చివరివిడత నామినేటెడ్ పదవులు అయినా దక్కుతాయో లేదోనని బెంగతో ఉన్నారు. కష్టపడే వారికి పదవులు ఉంటాయని చెబుతున్న అవి ఎప్పటికీ కార్యరూపం దాల్చుతాయనేది తెలుగుతమ్ముళ్ళు నిర్వేదంతో కొట్టుమిట్టాడుతున్నారు. చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో ఎవరికి తగిన గుర్తింపుతో పదవులు వస్తాయనేది భేరీజు వేయలేకపోతున్నారు.గత మూడునాలుగు దశాబ్ధాలుగా కష్టకాలంలోనూ పార్టీకి కష్టపడిన కేడర్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు. 2024లో జనసేనపార్టీ, బిజెపితో కలసి టిడిపి కూటమి పార్టీలుగా ఏర్పడ్డాయి. ఉభయజిల్లాల్లో ఆ రెండు పార్టీలకు పెద్దగా నాయకులు లేరనే చెప్పుకోవచ్చు. తిరుపతిలో అప్పటి పరిస్థితుల్లో జనసేన పార్టీకి టిక్కెట్ ఖరారుచేసి చిత్తూరు నుండి ఆరణి శ్రీనివాసులును ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేయించి కూటమి తరపున గెలిపించారు. ఈ కీలక వ్యవహారంలో టిడిపి కేడర్ నేతలు, కార్యకర్తలు కష్టపడటంతోనే సాధ్యమనేది అధిష్టానం తెలుసుకుంది.ఇప్పటి వరకు ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో సొంత పార్టీలో ఎవరికీ దక్కకపోవడం నిదర్శనంగానే కార్యకర్తలు చెబుతున్నారు. ఇప్పటికే ప్రకటించిన టిటిడి బోర్డులో కూడా తిరుపతి నుండి బిజెపికి చెందిన భానుప్రకాష్‌రెడ్డికి రెండవసారి అవకాశం కల్పించారు. చంద్రగిరి నియోజకవర్గంనుండి కొట్టాలకు చెందిన బంధువు అనిమిని రవినాయుడుకు శాప్ ఛైర్మన్‌గా, కుప్పంకు చెందిన పార్టీసీనియర్ నాయకుడు పిఎస్ మునిరత్నంకు ఆర్టీసి ఛైర్మన్‌గా, టిటిడి బోర్డులో వైద్యం శాంతారామ్‌కు సభ్యుడుగా , చంద్రగిరి నియోజకవర్గం దివాకర్‌రెడ్డికి తుడ ఛైర్మన్‌గా, డాక్టర్ హరిప్రసాద్‌కు హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్‌గా, సుగుణమ్మకు పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా పదవులు దక్కాయి. ఇప్పటికే పలు కీలక పదవులు ఇచ్చేయడంతో ఇప్పుడు చివరి విడత నామినేటెడ్ పదవులు కూడా పార్టీకి కష్టపడిన తిరుపతికి చెందిన టిడిపి కేడర్ నేతలకు దక్కుతాయా అనే సందిగ్ధంలో ఉన్నారు. ప్రాధాన్యత ఉన్న పార్టీ సీనియర్ నాయకుల్లో అదృష్టం ఎవరిదనేది చంద్రబాబు రాజకీయ వ్యూహంపై నిర్ణయం ఉంది.

### ఎట్టకేలకు కాణిపాకం
## ట్రస్ట్‌బోర్డు సభ్యుల నియామకం

కాణిపాకం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులను నియమిస్తూ ఎట్టకేలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవులు పందేరంలో భాగంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్‌గా గత మాజీ ఛైర్మన్ మణినాయుడును నియమిస్తూ గత నెల 18వ తేదిన ప్రభుత్వం ప్రకటించింది. అయితే సభ్యులను మాత్రం నియమించలేదు. అయితే ఎట్టకేలకు 20 రోజుల అనంతరం పాలకమండలి సభ్యులను కూడా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాలకమం డలిలో 16 మందిని సభ్యులుగా నియమించగా జనసేన పార్టీకి సంబంధించి ఇద్దరు, బిజెపి పార్టీకి ఒకరు వంతున సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాలకు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలకవర్గ సభ్యులుగా చంద్రశేఖర్‌రెడ్డి(టిడిపి, పూతలపట్టు), డాక్టర్ బివి నరేష్(కుప్పం, జనసేన), పరిమి చంద్రకళ(తాడిపత్రి, టిడిపి), కెఎస్ అనసూ యమ్మ (జిడినెల్లూరు, టిడిపి), కత్తి సుధాకర్‌రెడ్డి (పూతలపట్టు, టిడిపి), సంధ్యారాణి(దేవరకొండ, టిడిపి), సునీత గుంటుపల్లి(పత్తిపాడు, టిడిపి), కొత్తపల్లి శివప్రసాద్(పూతలపట్టు, జనసేన), టివి రాజ్యలక్ష్మీ(కర్నూలు, టిడిపి), పుట్ల నాగరాజునాయుడు (పూతలపట్టు, టిడిపి), శ్రీపతి సతీష్(తెలంగాణ టిడిపి), పెరుమాళ్ సుబ్రమణ్యంరెడ్డి(పూతలపట్టు, బిజెపి), కీలపర్తి రాజేశ్వరి(మాడుగుల, టిడిపి), పద్మలత కనకరాజు(చంద్రగిరి, టిడిపి), వసంత(కుప్పం, టిడిపి), వి.శ్రీవాణి(పీలేరు, టిడిపి)లను ప్రభుత్వం పాలకమండలి సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పాలక మండలి ఛైర్మన్, సభ్యులు ఒకటిరెండు రోజుల్లో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం వున్నట్లు తెలుస్తోంది.

## దుస్థితిలో దండపల్లె రోడ్డు
### రాకపోకలకు అంతరాయం
### హడలెత్తుతున్న వాహనచోదకులు



పలమనేరు టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:
పలమనేరు దండపల్లె రోడ్డు అధ్వాన్నంగా ఉంది. కురుస్తున్న వర్షాలకు గుంతలు తేలి రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దండపల్లె రోడ్డులో శివాడి,మాడి గ్రామాల వరకు 20 కిమీల దూరంలో సుమారు 15 గ్రామాలున్నాయి. పలమనేరు నుండి దాదాపు రెండు కి.మీల దూరంలో బెంగళూరు నుండి తిరుపతి, నెల్లూరు, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్ళడానికి నాలుగులైన్ల నేషనల్ హైవే ఉంది. నేషనల్ హైవే దాటుకొని మళ్ళీ దండపల్లె రోడ్డులో వెళ్ళాల్సి వుంటుంది. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌తో పాటు నల్లగుట్లపల్లె, కొత్తపల్లె, దండపల్లె, మాడి శివాడి వంటి గ్రామాల నుండి నిత్యం ఎంతో మంది తమ పనుల కోసం ద్విచక్రవాహనాలు కార్లు సైకిళ్ళపైన పలమనేరుకు వస్తుంటారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ నుండి లోడ్లతో భారీ వాహనాలు కూడా వస్తుంటాయి. దాదాపు 10 ఏళ్ళ క్రితం ఈ రహదారిపై సింగల్ రోడ్డుగా తారురోడ్డు వేశారు. ఐతే కురుస్తున్న వర్షాలకు రహదారి కంకర తేలిపోయి గుంతల మయమైంది. అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. ఎవరైనా కార్లు ఇతర వాహనాల్లో ఎదురుగా వస్తే ఇక అంతే సంగతులు. ద్విచక్రవాహనాలు గుంతల్లో పడి ప్రమాదాలు జరగుతున్నాయి. ప్రజాప్రతినిధులు అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ రహదారిని పూర్తి స్థాయిలో తారురోడ్డు వేయాలని పలువురు కోరుతున్నారు.

### స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం
# చంద్రబాబుకు లేదు
### - నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి అక్టోబర్ 8, ప్రభాతవార్త
స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబుకు ధైర్యం లేదని వెంకటగిరి నియోజక వర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నేదురుమల్లి నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం సీఎం చంద్రబాబు నామినేటెడ్ పదవులతో కాలయాపన చేస్తున్నట్లు తెలిపారు. వెంకటగిరిలో నామినేటెడ్ పదవులు రేటు పెట్టి పలు పదవులను కట్టబెట్టారని విమర్శించారు. మూడన్నారేళ్లుగా ఖాళీగా ఉన్న వెంకటగిరి జెడ్పిటిసి పదవికి ఎన్నికలు నిర్వహించకుండా ఒంటిమిట్ట, పులివెందుల జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం స్థానిక సంస్థల ఎన్నికలపై చంద్రబాబు వైఖరికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు సహజ ధోరణి లో చేసిన మోసాన్ని రాష్ట్ర ప్రజలు తొందరగానే గ్రహించారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవాలని ఎదురు చూస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందని, ఏడు త్రై మాసికాలు కు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల ఊసే లేదన్నారు. మహిళలకు ప్రతినెల రూ 1500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 హామీలు అమలు చేయకపోగా స్త్రీనిధి ద్వారా మహిళలకు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిరుద్యోగ యువతకు ఆ పథకాలు అమలు అయ్యాయని వాటి గురించి ఎవరు మాట్లాడేదానికి లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం సరికా దన్నారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మందిలో వైఎస్సార్సీపీలో ఎంపీపీ చేసిన 120 మంది స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్, కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, పాపికన్ను మధుసూదన్ రెడ్డి లకు స్థానం దక్కడం హర్షణీయమని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వైద్యం వదిలి మద్యంకు ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలయ్య, పద్మశాలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు శంకరయ్య, ధనియాల రాధా, ఎం ఎ నారాయణ, నాయకులు హరికృష్ణ, సతీష్, మురళీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామీణ రోడ్లకు మహర్దశ
### - కలెక్టర్

బంగారుపాళ్యం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వల్ల గ్రామీణ రోడ్లకు మహర్ధశ పట్టిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. బుధవారం బంగారుపాళ్యం- రాగిమాను పెంట రహదారి నిర్మాణానికి కలెక్టర్ సుమిత్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ రహదారి గుండా పలు గ్రామాలకు రాకపోకలు సాగుతున్నాయని, ఈ రహదారి అస్థవ్యస్థంగా తయారైందన్నారు. పలు మార్లు ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ రహదారి నిర్మాణం కోసం వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ రహదారి పనుల కోసం ప్రభుత్వం రూ.1.50 కోట్లు మంజూరు చేసిందన్నారు. అలాగే అదనంగా మరో రూ.50 లక్షలు మంజూరుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి తోడు 7.5 కిమీల రాగిమానుపెంట రహదారి బిటి రోడ్డు రెన్యూవల్‌కు రూ.2.60 కోట్లు ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు ఎన్‌పి జయప్రకాష్, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పి ధరణి, జనార్ధన్‌గౌడు, సింగిల్ విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కోకా ప్రకాష్‌నాయుడు, నాయకులు కమలనాథరెడ్డి, లోకనాథనాయుడు, శివ, బాలకృష్ణ, ఆరీఫ్, నాసిర్ ఖాన్, రాధాకృష్ణ, పంచాయతీరాజ్ డిఇ నవీన్‌కుమార్, డిఇ ప్రసాద్‌నాయుడు, ఎఇ కృష్ణ, ఆర్అండ్‌బి ఎఇ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



రహదారి పనులకు భూమిపూజ చేస్తున్న కలెక్టర్ , ఎమ్మెల్యే

### సైన్సుతో సంబంధమైన పరిశోధనలు
## పశువైద్యంలో అవసరం
### విశ్రాంత ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.తిలగర్



తిరుపతి విద్య, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
పశువైద్య చికిత్స, బోధన సముదాయ విభాగము, పశువైద్య కళాశాల, తిరుపతి రెండు రోజుల జాతీయ సదస్సు బుదవారం ప్రారంభోత్సవం జరిగినది.ఈ జాతీయ సమావేశానికి 14 రాష్ట్రాల నుండి, 25 పశువైద్య కళాశాలల నుండి 250 పశువైద్య విద్యార్థి,విద్యార్థినులు హాజర య్యారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా విశ్రాంత ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.తిలగర్,తమిళనాడు పశువైద్య విశ్వవిద్యాలయం చెన్నై నుండి హాజరయ్యారు. ప్రత్యేక అతిధిగా శ్రీ వేంకటేశ్వర పశువైద్య వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జె.వి.రమణ,గౌరవ అతిధిగా ప్రొఫెసర్ ప్రతాబన్,అధ్యక్షులు, ఇండియన్ సొసైటీ ఫర్ అడ్వాన్సుమెంటు ఆఫ్ కెనైన్ ప్రాక్టీస్ హాజరయ్యారు. సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ కే.వీరబ్రహ్మయ్య వున్నారు.ప్రొఫెసర్ తిలగర్ మాట్లాడుతూ పశు వైద్యములో స్పెషలిలైజేషన్ చాల అవసరమని తెలియచేసారు.బేసిక్ సైన్సుతో సంబంధమైన పరిశోధనలు పశువైద్యంలో చాలా అవసరమని తెలియచేసారు. ఉపకులపతి ప్రొఫెసర్ జె.వి. రమణ పశు వులలో వచ్చు వ్యాధుల నివారణకు ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ పాత్ర చాలా వుంది అని తెలియచేసారు.గౌరవ అతిధిగా ప్రొఫెసర్ ప్రతాబన్ మాట్లా డుతూ శస్త్ర చికిత్స విభాగము డయాగ్నోసిస్ విభాగము ప్రాముఖ్య త,వ్యాధి నిర్ధారణ విభాగాల పాత్ర చాలా అవసరమని తెలియచేసారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ వి. వైకుంతరావు మాట్లాడుతూ పశువుల వ్యాధులు ప్రారంభ దశలో వ్యాధి నిర్ధారణ చేయుట వలన సంభవించు ఉపయోగాలు తెలియచేసారు.పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ పి.జగపతి రామయ్య మాట్లాడుతూ ఈ జాతీయ సమావేశము ద్వారా విద్యార్థి విద్యార్థినులు ఆధునిక పద్ధతిలో వ్యాధి నిర్ధారణ,చికిత్స, నివారణ చర్యలు నేర్చుకోవలయునని తెలియచేసారు. సభాధ్యక్షులుగా ప్రొఫెసర్ కే వీరబ్రహ్మయ్య మాట్లాడుతూ, ఆప్తమాలజి సేవలను పశువైద్య చికిత్స, బోధన విభాగములలో ఆధునిక పద్ధుతులలో సమకూర్చాలని విశ్వవిద్యాలయ ఉపకులపతికి విన్నవించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎమ్.రఘునాథ్, ప్రొఫెసర్ ఎన్.ధనలక్ష్మి, ప్రొఫెసర్ ఎస్.భారతి, డా.నస్రీన్ పాల్గొన్నారు.

## సత్వరం మరమ్మతు పనులు గుర్తించి నివేదిక
### - మండల స్పెషల్ ఆఫీసర్లకు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని సంక్షేమ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి సమస్యలు గుర్తించి నివేదిక తయారు చేసి సంబంధిత హెచ్‌ఓడిలకు అందించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ కలెక్టరేట్ నుండి బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వడీ కేంద్రాల్లోని సమస్యలపై మండల స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభివృద్ధి పనులకు ఎలాంటి నిధుల సమస్య లేదని, అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.10 లక్షలు, సంక్షేమ వసతి గృహాలకు రూ.20 లక్షలు మంజూరు చేయడానికి సిద్ధంగా వున్నాయన్నారు. ఇందుకు కావాల్సిన నిధులు 15వ ఆర్థిక సంఘం, జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతిగృహాలను తనిఖీ చేసినపుడు సంక్షేమ వసతి అధికారి వున్నాడా! లేదా! పిల్లలకు మౌళిక వసతులు వున్నాయా! లేవా! పిల్లలు ఎలా చదువుతున్నారు! వారి ప్రొగ్రెస్ రిపోర్టలను పరిశీలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పెద్ద ఎత్తున వర్షాలు కురిసే అవకాశం వుందని, గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు పరిశుభ్రంగా వుంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు నామమాత్రంగా చేయకుండా పక్కాగా చేసి మండల స్థాయిలో వున్న సమస్యలను నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సమీక్షిస్తానన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్

## ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు కుప్పం నుంచే శ్రీకారం
### ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ - ప్రజలకు సార్వత్రిక ఆరోగ్య పరీక్షలు ప్రారంభం !!

కుప్పం, అక్టోబర్8 ప్రభాతవార్త
ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనకు సిఎం చంద్రబాబు నాయుడు కుప్పం నుంచే శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలో భవ్య హెల్త్ సర్వీసెస్ వారిచే పైలట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న సార్వత్రిక ఆరోగ్య పరీక్షల వైద్య శిబిరాలను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్,కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ పిఎసి సభ్యుడు రాజ్‌కుమార్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలోని తొమ్మిది పిహెచ్‌సిల పరిధిలోని గ్రామాల్లో ఈ శిబిరాలు 45 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. దాదాపు తొంభై వేలమందికి వైద్యపరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఏ వ్యాధులు ఉన్నాయో గుర్తించి అందుకు తగిన చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. 47రకాల రక్త పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రజలు ఈవైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, పార్టీఅధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, ఉదయ్, సుబ్బు, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్,కో ఇన్‌చార్జ్ తిరుమగళ్, కాణిపాకం బోర్డు సభ్యుడు నరేష్, రెస్కోడైరెక్టర్లు ఆర్ముగం,తులసినాథ్, కౌన్సిలర్లు జిమ్‌దాము,సోమశేఖర్,జాకీర్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ గంగాదేవి, ఎంఎస్ విజయకుమారి, వైద్య




# అడ్డగోలు ఆక్రమణలు: పట్టించుకోని అధికారులు



తొట్టంబేడు మండలంలో చెరువు మధ్యలో బోర్ వేసిన దృశ్యం

**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవటంలో అధికారులు విఫలమౌతున్నారు. ఫిర్యాదులు అందినా తిరిగిచూడటం లేదంటే ఇందులో ఆంతర్యమేమిటో ఎవ్వరికి అంటుపట్టడం లేదు. ముఖ్యంగా ప్రభుత్వ భూములతో పాటు చెరువుల చెరబడుతున్నారు. నడిచెరువులో బోర్లు వేస్తుంటే, వరవ కాలువల్లో రియల్ ఎస్టేట్ దందా సాగుతుంది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి కూత వేటు దూరంలో తొట్టంబేడు చెరువు ఉంది. ఇక్కడ మంగళవారం ఓ బోరు వాహనం ఏర్పాటు చేయటం గమనించదగ్గ విషయం. ఇక కాలువలో ప్లాట్లు వేయటం గమనించదగ్గ విషయం. ఇక ఇటు రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ఎందుకు నిద్రావస్థలో ఉన్నారో ఇందులో ఆంతర్యమేమిటో ముక్కంటీశునికే ఎరుక**

తొట్టంబేడు,అక్టోబర్ 8 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పట్టణానికి కేవలం అర్ధకిలో మీటర్‌దూరంలో తొట్టంబేడు చెరువు ఉంది. ఇక్కడ ఓ వ్యక్తి విచ్చల విడిగా పట్టపగలు బోరు వేయటం చర్చనీయాంశంగా మారింది. అంతేకాక చుట్టుపక్కల చెరువు వరవ కాలువలో ప్లాట్లు వేస్తున్నారు. శ్రీకాళహస్తి-చెన్నై రోడ్డు పక్కనే ఈ తతంగం జరుగుతుండటంతో పట్టణం చర్చనీయాంశంగా మారింది.సర్వే నెంబర్ 152లో ఆక్రమణదారులు 1.2సెంట్ల భూమిని అక్రమించుకుంటున్నట్లు భగ్గుమంది.ఈ సంఘటనకు సంబందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందినా పట్టించుకోలేదని తెలిసింది.అయితే బోరు డ్రిల్ చేసే వరకు అధికారులకు కనబడలేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. పట్టణానికి కూత వేటు దూరంలో చెన్నై

### చెరువుల్లో బోర్లు:కాలువల్లో రియల్ ఎస్టేట్లు

నాయుడుపేట బైపాస్‌లో ప్రభుత్వభూములు, చెరువుల్లో విచ్చల విడిగా ఆక్రమణలు చోటు చేసుకుంటున్నాయి. రియల్‌ఎస్టేట్‌వ్యాపారులు ప్లాట్లువేసి అమ్మేస్తున్నారు.కానీ ప్రభుత్వ భూములు కాపాడాలనే ధ్యాస రెవెన్యూ అధికారులకు లేకపోవటం గమనిస్తే ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారుల మద్దతు ఉందా? అని చర్చించుకుంటున్నారు.

స్థలం మాది: రికార్డులున్నాయి

తొట్టంబేడు చెరువులో బోరు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలపై కొందరు ముస్లిం నాయకులు ఖండించారు. ఎవరో ఈ అంశాన్ని సంచలనం చేయటానికి ప్రయత్నిస్తున్నారని తమ వద్ద ఈ భూములకు సంబంధించి రికార్డులున్నాయన్నారు.ఈ భూములు ఇప్పటివి కాదని సుమారు 10 సంవత్సరాలకు ముందే తాము కొనుగోలు చేసామన్నారు. ప్రస్తుతం ఈ స్థలంలో బోరును మా స్థలంలోనే వేసుకున్నామని వివరణ ఇచ్చారు.

## కుప్పం డిపోలో అధికారుల బదిలీలు

కుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

స్థానిక ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న పలువురు అధికారులు బదిలీ అయ్యారు. అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న దినేష్ పుంగనూరు డిపో మేనేజర్‌గా బదిలీ అయ్యారు. అలాగే డిపోగ్యారేజ్ ఎఫ్ఎంగా ఉన్న ప్రేమ్‌కుమార్ పులివెందుల డిపో మేనేజరుగా బదిలీ అయ్యారు. నెల్లూరు - 1 డిపో ఎంఎఫ్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ కుప్పం డిపో గ్యారేజ్ ఎంఎఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా వీరిని ఎన్ఎంయుఎ నేతలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేతలు రహంతుల్లా, దిలీప్‌కుమార్, జయశంకర్, మొగిలీశ్వరయ్య, మునస్వామి, జయపాల్, ఎల్లుస్వామి, రాజ, చంద్ర నాయక్, వైసిరెడ్డి, మురళి, శరవణ, బ్రహ్మ పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తల మృతి.. నేతల సంతాపం

శాంతిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండల పరిధిలో ముగ్గురు తెదేపా సీనియర్ కార్యకర్తలు వేర్వేరుచోట్ల మృతి చెందారు. దీంతో నేతలు వారికి నివాళులు అర్పించి కుటుంబీకులను పరామర్శించారు. కెనమాకులపల్లిలో తెదేపా సీనియర్ కార్యకర్త వెంకటేష్ విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. అలాగ రాళ్లబూదుగూరుకు చెందిన రియాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. బెండనకుప్పంలో సీనియర్ కార్యకర్త నారాయణమ్మమృతి చెందారు. దీంతో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్‌సురేష్‌బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ తదితరులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నేతలు రాజేంద్ర ప్రసాద్, నాగరాజు, పిఏసిఎస్ ఛైర్మన్ గోపాల్, విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, చంద్ర, అనసూయ, సత్యేంద్రశేఖర్, జయరాంరెడ్డి, లోకేష్, మణి, బాలు, సింగిరి శ్రీనివాసులు, చలపతి, శివకుమార్, మంజునాథగౌడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా రెండువేల వీధిలైట్లు ఏర్పాటు

శాంతిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో శాంతిపురం మండలంలో కొత్తగా రెండువేల వీధి దీపాలు మంజూరయ్యాయని వీటిని దీపావళి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేయనున్నట్లు ఎంపిడిఓ పిఆర్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో హైమాస్ట్, వీధి లైట్ల ఏర్పాటుపై నేతలు ఎంపిడిఓతో చర్చించారు. దీంతో ఎంపిడిఓ మాట్లాడుతూ త్వరలోనే వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నేతలు విశ్వనాథనాయుడేఉప, నాగరాజు, రాజేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పి మైనార్టీ కమిటీ ఎన్నిక

రామకుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల తరపున నూతనంగా మండల మైనార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయం వద్ద ఈ ఎన్నికలను జిల్లా ఇన్‌చార్జ్ కిషోర్, జిలా అధ్యక్షుడు ప్రకాష్ నేతృత్వంలో నిర్వహించారు. మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా నాసిర్ బాషా, గౌరవాధ్యక్షుడిగా రియాజ్ అహ్మద్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నేతలు వెంకటేష్, గోవిందప్ప, జయప్ప, రమేష్, రిజ్వాన్ బాషా, హాఫీజ్, ముజాహిద్, చాంద్ బాషా పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎంపిహెచ్ఇఓ సంఘ అధ్యక్షుడిగా శివయ్య

చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



రాష్ట్ర ఎంపిహెచ్ఇఓ సంఘ అధ్యక్షుడిగా శివయ్య నియమితులయ్యారు. ఈ మేరకు చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ఎంపిహెచ్ఇఓ సంఘ అధ్యక్షుడిగా నియమితులైన శివయ్య బుధవారం మాట్లాడుతూ ఇది వరకు రాష్ట్ర స్థాయిలో ఎంపిహెచ్ఇఓ, సిహెచ్ఓల సంఘం కలిసి వుండేదని ప్రస్తుతం ఆ సంఘంలో ఎంపిహెచ్ఇఓలకు సరైన న్యాయం జరుగకపోవడంతో ఎంపిహెచ్ఇఓ, సిహెచ్ఓల సంఘం నుండి ఎంపిహెచ్ఇఓలు విడిపోయి రాష్ట్రంలో కొత్తగా ఎంపిహెచ్ఇఓ సంఘంను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా శివయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.రామరాజు, రాష్ట్ర కోశాధికారిగా టి.విద్యాసాగర్ నియమితులై సంఘంను రిజిష్టర్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,100 మంది ఎంపిహెచ్ఇఓలు వున్నామని, ఎంపిహెచ్ఓల సమస్యలను సంఘం తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే సిహెచ్ఓ బేసిక్‌తో సమానంగా ఎంపిహెచ్ఇఓల బేసిక్ వుండాలని, ఎంపిహెచ్ఇఓలకు గెజిటెడ్ హోదా కల్పించాలని, ఎంపిహెచ్ఇఓలను మండల హెల్త్ ఆఫీసర్‌గా మార్పు చేయాలని, రాష్ట్ర స్థాయిలో అబాలీష్ అయిన ఎంపిహెచ్ఇఓ పోస్టులను జిల్లా, అర్బన్, అర్బన్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, మున్సిపల్ కార్యాలయాల్లో సర్దుబాటు చేయాలన్నారు.

## బోడబండ్ల వాసికి జాతీయ సేవా పథకం

*బంగారుపాళ్యం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



మండలంలోని బోడబండ్ల గ్రామానికి చెందిన డాక్టర్ రెడ్డి జీష్ణుకు జాతీయ సేవా పథకం లభించింది. ఈ నెల 6వ తేదీ న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా రెడ్డి జీష్ణు అందుకున్నారు. డాక్టర్ రెడ్డి జీష్ణు చిత్తూరు అపోలో వైద్య కళాశాలలో డెంటల్ డాక్టర్‌గా పని చేస్తున్నారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ నరసింహులు కుమార్తె ఆదిలక్ష్మీ కుమారుడు రెడ్డి జీష్ణు. గ్రామానికి చెందిన ఇతను రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు పొందడంతో బుధవారం గ్రామస్తులు అతనిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మానంలో సర్పంచ్ నిర్మల మొగిలీశ్వర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 11న పివికెఎన్ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

**చిత్తూరుహెల్త్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, కలెక్టర్ సుమిత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి తెలిపారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి డిఆర్‌డిఎ సమావేశభవనంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న ఉచిత వైద్య శిబిరం విజయవంతం చేయడానికి పక్కా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## చర్చి నిర్మాణ పనులు పరిశీలించిన విజయానందరెడ్డి



**గుడిపాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** మండల పరిధి లోని 197 రామాపురం గ్రామంలో నూతనంగా నిర్మి స్తున్న చర్చి నిర్మాణ పనులను బుధవారం చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చర్చి ఫాదర్, స్థానికులతో చర్చించి చర్చి నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రకాష్, జనార్ధన్, రజనీకాంత్, మధు రాయల్, విజయ్, చర్చి నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 13న బ్యాంకు సేవల్లో అంతరాయం

**గుడిపాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో బుధవారం సాయంత్రం నుండి ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటల వరకు బ్యాంకు సేవల్లో అంతరాయం ఏర్పడుతుందని మేనేజర్ నాగరాజు పేర్కొన్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకుగా వుంటూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నంది విలీనం కావడంలో భాగంగా జరిగే సాంకేతిక ప్రక్రియల్లో భాగంగా ఖాతాదారులకు బ్యాంకు సేవలు ఈ రోజుల్లో అందుబాటులో వుండవని తెలిపారు. ఈ విషయంను ఖాతాదారులు గుర్తించి బ్యాంకు అధికారులకు సహకరించాలని కోరారు.

## సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు

కల్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త



ఎంజెఆర్ విద్యా సంస్థల్లో సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు విద్యా సంస్థల చైర్మన్ ఎంపి అవినాష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల జిఎస్‌టి నోడల్ ఆఫీసర్ ఎస్. సాబ్జాన్, పులిచర్ల ఎంఇఓలు సి. సిద్ధరామయ్య, పి. తాతయ్య, పంచాయితీ సెక్రటరీ ఎ. రమణయ్య, వారి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎస్‌టి నోడల్ ఆఫీసర్ సాబ్జాన్ మాట్లాడుతూ వివిధ రకాల పన్నులు గుర్తించి వివరిస్తూ కొత్తగా తీసుకువచ్చిన జిఎస్‌టిలో కలిగిన ప్రయోజనాలు గురించి సవివరంగా తెలిపారు. అనంతరం ఎంఇఓ సిద్ధరామయ్య మాట్లాడుతూ జిఎస్‌టిలో తీసుకువచ్చిన మార్పులు పేద మధ్య తరగతి ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎంఇఓ తాతయ్య మాట్లాడుతూ రోజువారీ ఉపయోగించే వస్తువులపై జిఎస్‌టిలో మార్పుల గురించి సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రమణయ్య 5 శాతం, 18 శాతం జిఎస్‌టి పరిధిలోకి వచ్చే వస్తువులు, సేవల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## 18 నుండి చెకుముకి టాలెంట్ టెస్ట్ : గోడపత్రిక ఆవిష్కరణ

పలమనేరు టౌన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు ఈ నెల 18 నుండి డిసెంబర్14 వరకు ఉంటాయని జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు అరుణ్‌శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి యుగంధర్‌బాబు, కోశాధికారి గిరిధరమూర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక సాయిమేధా పాఠశాలలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 ఏళ్ళుగా రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యార్థులకు సైన్స్‌లో ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతిఏటా చెకుముకి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఈ సారి కూడా ఈ నెల 18న పాఠశాల స్థాయిలోనూ నవంబర్ 14న మండల స్థాయిలోనూ, నవంబర్ 23న జిల్లా స్థాయిలోనూ, డిసెంబర్ 12,13,14న రాష్ట్ర స్థాయిలోనూ ఈ టాలెంట్ టెస్ట్‌లు ఉంటాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఈ చెకుముకి సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణలో డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బాబు, సేవారత్న శ్రీపురం సీతారామయ్య, సన్నిరాజ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## 12న ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

పలమనేరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:

పలమనేరు లయన్స్‌క్లబ్, చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో పలమనేరు లయన్స్‌క్లబ్‌లో ఈ నెల 12న ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జయశంకర్, కోశాధికారి పుహళేంది, కార్యదర్శి మహమూద్, ఛైర్మన్ చంద్రయ్యశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో కీళ్ళ నొప్పులు, నడుము నొప్పి, మధుమేహం, సోరియాసిస్, మొలలు, నరాల సంబంధిత వ్యాధులు, బుద్ధి మాంద్యం పిల్లలకు, మహిళలకు ప్రత్యేక చికిత్సలు ఉంటాయని తెలిపారు. ప్రముఖ వైద్యులు రమేష్‌బాబు, సురేఖ, ప్రభాత్, మౌనిక చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యాత్రీకులకు ఆహ్లాదకరంగా పర్యాటక అభివృద్ధి : గువ్వల

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 8 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండకు వచ్చే యాత్రీకుల మనసు దోచే విధంగా టూరిజాన్ని అభివృద్ధి పరచుతున్నట్లు తెదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. బుధవారం ఈమేరకు బోయకొండకు సమీపంలోని దాదాపు 20ఎకరాల్లో టూరిజానికి కేటాయించిన స్థలాన్ని టూరిజం జిల్లా డిటిసిఓ నరేంద్రకుమార్ పరిశీలించారు. రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలివస్తున్న క్రమంలో పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. అనంతరం స్థలాన్ని పరిశీలించారు. సర్వేచేసి సంబంధిత రికార్డులు అప్పగించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. తేదేపా నాయకులు బోయకొండ సుబ్బు, సోమశేఖర్, అర్జున్‌రాయల్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన ధరలను తెలుసుకొని పొదుపు పాటించండి

చౌడేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మార్కెట్‌లో తగ్గిన ధరలను తెలుసుకొని పొదుపును పాటించాలని ప్రిన్సిపాల్ జయప్రకాష్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూపర్ జిఎస్టీ 2.0-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ2.0ను అమలు పరచిందన్నారు. ఇందులో భాగంగా దాదాపు 399వస్తువులపై జీఎస్టీని తగ్గించిందన్నారు. ప్రతి వినియోగదారుడు తెలుసుకొని నగదును పొదుపు చేసుకోవాలన్నారు. అనంతరం జీఎస్టీపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనరబరచిన వారికి ప్రోత్సాహకాలందించారు. ఇనాఛార్జ్ ఎంపిడిఓ షబ్బీర్ అహమ్మద్, జీఎస్టీఓ నోడల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండ దేవస్థానం గిరి జనసేనకు ఇవ్వాలి

చౌడేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



శక్తిక్షేత్రం బోయకొండ దేవస్థానం ఛేర్మన్ పదవిని జనసేనకు కేటాయించాలని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ సిరివేలు గంగాధర్(చిన్నారాయల్) కోరారు. ఈ మేరకు ఆయనతోపాటు పుంగనూరు సింగిల్‌విండో అధ్యక్షుడు పగడాల రమణ, నాయకుడు కోలా సోమశేఖర్‌లు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఇప్పటికే బోయకొండ ఛేర్మన్ పదవిని జనసేన పార్టీకి చెందిన వ్యక్తులకు కేటాయించాలని ప్రతిపాదనలు పంపినట్లు వారు వివరించారు. అంతే కాకుండా పుంగనూరు నియోజకవర్గ వ్యాప్తంగా వున్న నామినేటెడ్ పదవుల్లో జనసేపార్టీకి సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్నారు. పార్టీలో కష్టపడినవారికి పదువులు లభిస్తాయనీ, బోయకొండ ఛేర్మన్ కోసం చిన్నారాయల్‌కు ఇవ్వాలని అధిష్టానానికి లేఖను పంపినట్లు వివరించారన్నారు. దీంతో మంత్రికి వారందరూ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన 104 వాహనాలు ప్రారంభం

కుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పానికి నూతనంగా మంజూరైన రెండు 104 వాహనాలను ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పిడి వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కడ సభ్యుడు రాజ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ వాహనాలను నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో వినియోగించడంతో పాటు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించేందుకు ఉపయోగించనున్నట్లు డా॥ కంచర్ల తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, పార్టీఅధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, రాజగోపాల్, సుబ్బు, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కో ఇన్‌చార్జ్ తిరుమగళ్, కాణిపాకం బోర్డు సభ్యుడు నరేష్, రెస్కోడైరెక్టర్లు ఆర్ముగం, తులసినాథ్, కౌన్సిలర్ సోమ శేఖర్, యువ నేత హర్షధర్మతేజ, పిఎస్ సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ గంగాదేవి, ఎంఎస్ విజయకుమారి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిలో 2.65లక్షల రికవరీకి ఆదేశాలు

కుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

కుప్పం మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో 2.65లక్షల రికవరీకి పి.డి.రవికుమార్ ఆదేశించారు. మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సామాజికతనిఖీ బహిరంగ సభ రెండోరోజు బుధవారం కూడా కొనసాగింది. 29 పంచాయతీల రికార్డులు పరిశీలించిన అనంతరం పి.డి. వివరాలు వెల్లడించారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి 1.11లక్షలు, పంచాయతీరాజ్ పరిధిలో జరిగిన పనులకు గాను 1.26లక్షల రికవరీకి ఆదేశించారు. ఇక సుమారు 19 పంచాయతీల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లకు 27వేల రూ.లు జరిమానా విధించినట్లు ఎపిఓ హరినాథ్ తెలిపారు.

## సిఎం చంద్రబాబుచే అవార్డు అందుకున్న కడ పి.డి.

కుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ స్వచ్ఛాంధ్ర -2025 అవార్డును అందుకున్నారు. కుప్పంలోని కడ కార్యాలయం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రభుత్వ, స్వచ్ఛ కార్యాలయంగా ప్రభుత్వం గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు అందజేసింది. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ పట్టాభి పాల్గొన్నారు. కాగా కుప్పం పట్టణ నడిబొడ్డున ఉన్న కడ కార్యాలయ ప్రాంగణంలో కడ పి.డి.వికాస్ మర్మత్ స్వచ్ఛత, పచ్చదనంకు ప్రాధాన్యత ఇచ్చారు. కార్యాలయ ఆవరణలో చక్కటి మినీ ఉద్యానవనం, కార్యాలయ ఆవరణలో పచ్చటి మొక్కలు, చెత్త కుండీలు ఏర్పాటుచేయించారు.

## ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు

కుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



కుప్పం ఎఫ్ఆర్వో జయశంకర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గరిగచీనేపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో వన్యప్రాణి వారోత్సవాలనుఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణపై చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో డిఆర్వో సమీర్ బాషా, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షల శిబిరానికి విశేష స్పందన

రామకుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో మండలంలో ప్రారంభించిన ఉచిత రక్త పరీక్షల శిబిరంకు విశేషస్పందన లభించింది. విజలాపురం పిహెచ్‌సి పరిధి బళ్ల, ఆనిగానూరు గ్రామాల్లో ప్రజలనుంచి రక్త నమూనాలుసేకరించి పరీక్షించారు. నవంబర్ 22వరకు ఈ శిబిరాలు నిర్వహిస్తామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, నేతలు రామూర్తి, నాగభూషణం, హెచ్ఎ బాలు, పుష్పజ్యోతి, సంధ్య, రాధ గ్లోరి, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ఇంటింటి ప్రచారం

చిత్తూరురూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త:



చిత్తూరు ఎమ్మెల్యే జగన్‌మోహన్ దిశానిర్దేశం మేరకు తెదేపా నాయకులు బుధవారం 4వార్డు పరిధిలో కాళేమ్మగుడివీధి, గాండ్లవీధి, శివాలయం వీధి, పాత పుత్తూరురోడ్డులో గృహాలు, దుకాణాల వద్ద కరపత్రాలను పంచుతు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జిఎస్టీ శ్లాబులో సవరణ తేవడం ద్వారా ప్రజలకు ఎంతో మేలుజరిగిందని, స్వదేశీ వస్తువుల వినియోగం పెంచేలా భారీగా పన్నులు తగ్గించిందన్నారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా ప్రజలకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజులు, నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయప్ప, మహిళానాయకురాళ్లు నళిని. లీలావతి, సబితా, క్లస్టర్ ఇన్‌ఛార్జీ భువనేశ్వరిలతో పాటు నాగలక్ష్మీ, గోపాలక్రిష్ణ, కోలా కిరణ్, సబిత, ప్రతిభ, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వకళాశాల విద్యార్థులకు జిఎస్టీపై అవగాహన

చిత్తూరురూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త:



చిత్తూరుపట్టణంలోని శ్రీమతి సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల, పివికెయన్ ప్రభుత్వ కళాశాల నందు బుధవారం విద్యార్థులకు జిఎస్టీ 2.0పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసారు. సావిత్రమ్మ మహిళా కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డా. ఉషారాణి మాట్లాడుతూ జిఎస్టీ గురించి ప్రతి పౌరుడికి, వినియోగదారుడికి తెలియవలసిన అవసరం ఎంతో వుందని, దీనిపట్ల అవగాహన కలిగివుండాలన్నారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డా. సి అశోక్‌కుమార్ విద్యార్థులకు సూపర్ జిఎస్టీ 2.0లలో ఏఏ అంశాలలో ఎంత శాతం తగ్గింది. దీనిద్వారా వినియోగదారులకు ఎంతవరకు లాభం చేకూరిందనే విషయాలపై వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్, కామర్స్ శాఖ అధ్యక్షుడు డా. వినీల, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నాగజ్యోతిలతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే పివికెయన్ ప్రభుత్వకళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. జీవనజ్యోతి ఆధ్వర్యంలో ప్రజలకు జిఎస్టీపై అవగాహన కల్పిస్తూ కళాశాల నుంచి గిరింపేట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారుఅధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదివిన బడి రుణం తీర్చుకోవడం మన ధర్మం

పుంగనూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త



మనకు విద్యను అందించిన బడుల రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మాజీ డిఎస్పి తెలుగుదేశం నాయకుడు కనుకుంట సుకుమార్ బాబు అన్నారు. శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల, బసవరాజు ఉన్నత పాఠశాలకు, బాలికల పాఠశాలకు బుధవారం క్రీడా పరికరాలు వితరణగా అందించారు. ప్రగతి దాత వాలంటరీ సేవా సంస్థ అధ్యక్షురాలు కె సులోచన ఆధ్వర్యంలో శుభారం డిగ్రీ కళాశాల కు సౌండ్ బాక్సులు, వాలీబాల్ మరియు నెట్టు అందించారు. బసవ రాజా కళాశాలకు మైక్ సెట్ సౌండ్ బాక్స్ వంద ప్లేట్లు, గ్లాసులు అందించారు. ఇదే క్రమంలో బసవరాజు ఉన్నత పాఠశాలకు టెన్నికాయిడ్ రింగులు, వంద ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు నాలుగు షటిల్ బ్యాట్స్ బంతులు, టెన్నికాయిట్ సెట్లు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు సివిరెడ్డి, పోలీస్ గిరి, అయూబ్ ఖాన్, ఆర్యవైశ్య సంఘ నాయకుడు రవిచంద్ర, విశ్రాంత ఉపాధ్యాయులు బాబు భరత్ భూషణ్, విశ్రాంత ఉద్యోగులు సత్య శ్రీనివాసులు, విద్యార్థులు, అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

పుంగనూరు అక్టోబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పిహెచ్‌సిలలో పనిచేస్తున్న దాదాపు 2,800 మంది డాక్టర్లు వారం రోజులుగా తమ సమస్యలు పరిష్కరించమని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్నారని. వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం పుంగనూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలందిచడంలో డాక్టర్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వీరి సమ్మె వల్ల చిత్తూరు జిల్లాలో పేద ప్రజలకు వైద్య సేవలు దూరమవుతున్నాయి. వారి ప్రతినిధులతో చర్చించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, గ్రామీణప్రాంతాల్లో ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. గతంలో ఇన్‌సర్వీస్ డాక్టర్లకు పి.జి.సీట్లలో 30 సీట్లను కేటాయించేవారు. దానిని రాష్ట్ర ప్రభుత్వం 15శాతానికి తగ్గించింది. దీనివల్ల ప్రభుత్వ రంగంలో సేవలందిస్తున్న డాక్టర్లు అదనపు విద్యార్హతలు పొందడానికి, స్పెష్యలైజేషన్ కోర్సు చదవడం ద్వారా మరింత సేవలందించే అవకాశం తగ్గిపోయింది. డాక్టర్లు ఎక్కువమంది ప్రయివేటు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యసేవలందించడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లకు ఈ సీట్లు కేటాయింపు ప్రోత్సాహకంగా ఉంటుంది. ప్రమోషన్ సౌకర్యం కల్పించమని, నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు

## జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

సదుం అక్టోబర్ 8 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అమలుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీఎస్టి తగ్గింపు పై ప్లేకార్డులతో ప్రదర్శన చేశారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకులు బాలస్వామి, డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్, సదుం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వేణుగోపాల్, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా సదం, పాలమంద, బుర్రగామంద, చెరుకువారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీఎస్టి తగ్గుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి, ఎంఈఓ నటరాజన్, దామోదరం, వసతి గృహ మరియు మండల పరిషత్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డిచే సదుం ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

సదుం అక్టోబర్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు సొంత ఊరైన ఎర్రతివారి పల్లెలో బుధవారం సదుం ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి మనవరాలు పుట్టు వెంట్రుకలు తీసే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుల దైవం అయిన అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, చౌడేపల్లె వైసిపి నాయకులు అంజిబాబు, నరసింహారెడ్డి, కళ్యాణ్ భరత్, మండల స్థాయి వైసిపి నాయకులు శివారెడ్డి, అంజిబాబు ,హనుమంత్ రెడ్డి, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, కరెంటు బాబు తదితరులు పాల్గొన్నారు.

## దాతల విరాళంతో రోడ్డుకు మరమ్మతులు

సోమల అక్టోబర్ 8 ప్రభాతవార్త



పొదల కుంట పల్లి పంచాయతీ తుగడం వారి పల్లి వద్ద ఉన్న చెరువు కట్ట గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి మరమ్మతులకు గురైంది. ఆ వైపు వెళ్లే బస్సులు వాహనాలు నిలచిపోవడంతో 3000 జనాభా గల నాలుగు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. దీంతో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు 10,000 విరాళం అందించడంతో మరమ్మతులు చేపట్టారు. పొదల కుంటపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గందోడి బాబురావు ఆధ్వర్యంలో ప్రసాద్ తదితరులు పాల్గొని రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో బుధవారం నుంచి రాకపోకలు ప్రారంభ మయ్యాయి. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చెన్నపట్నం చెరువు అభివృద్ధికి ప్రణాళికలు

సోమల, అక్టోబర్ 8 ప్రభాతవార్త



గత నెల 20న చిత్తూరు జిల్లా కలెక్టర్ ఇరికిపెంట సమీపంలోని చెన్నపట్నం చెరువు సందర్శించి అభివృద్ధికి హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు టూరిజం డెవలప్మెంట్ ఆఫీసర్ నరేందర్, ఎంపీడీవో ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడులతో కలిసి బుధవారం చెరువును పరిశీలించారు. చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం అనువైన ప్రదేశాలను గుర్తించారు. రెస్టారెంట్ ఎక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చెన్నపట్నం చెరువు అభివృద్ధి కమిటీ చైర్మన్ గల్లా బోస్, బాబురావు, కోటేశ్వరరావు, చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఆదాయ వనరులపై శిక్షణ

**తొట్టంబేడు,అక్టోబర్ 8 ప్రభాతవార్త** పంచాయతీల్లో సొంత ఆదాయాల వనరులను పెంచుకోవాలని ఎంఓటి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం తొట్టంబేడు మండల పరిషత్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ నాయకులు,డిజిటల్ సహాయకులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యక్ష;పరోక్ష పన్నులకు సంబంధించి మదింపు పద్ధతిని వివరించారు.అలాగే వనరులను ఎలా సమకూర్చుకొని అభివృద్ధి పనులకు ఎలా ఉపయోగించాలనే అంశంపై వినోద్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి పంచాయతీల అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నారు.ఇవి కాకుండా ఆయా పంచాయతీలు ఆర్థిక వనరులను పెంపొందించుకొని అభివృద్ధి పనులకు వినియోగించుకునే అంశానికి సంబంధించి వివరించారు.ఈ శిక్షణ ఎంపిడిఓ రవీంద్రనాద్,డెప్యూటీ ఎంపిడిఓ భార్గవ సత్యం పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల అభివృద్ధి కోసం బొజ్జల సైతం..



**రేణిగుంట అక్టోబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవ పథకంలో భాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రమేయంతో దాదాపు 679 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరడంతో ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యేను బుధవారం ఘనంగా సత్కరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం హర్షనీయమని ఆటో డ్రైవర్లు అన్నారు. డ్రైవర్లు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో ఆటో డ్రైవర్లకు కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు.రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సమాజ సేవలో రాస్ ముందంజ...



**రేణిగుంట అక్టోబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్రీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం ఆదేశాల మేరకు పొదుపు సంఘాల సంచాలకులు వెంకటరత్నం సూచనలతో రాస్ మహిళ జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ కరకంబాడి శాఖ రేణిగుంట మండలం వెంకటాపురం గ్రామ పంచాయితీ నందు బుధవారం ఉచిత మెగా పశు వైద్య శిబిరం జరిగింది. గ్రామ పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది పాడి రైతులు తమ పశువులను వైద్య శిబిరానికి తీసుకొచ్చారు. రేణిగుంట మండల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సునీత, డాక్టర్ స్రవంతి బృందం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. పశువుల కడుపులో నులిపురుగులు నశించడానికి మందు తాగించి పిడుదులు రాలిపోవడానికి మందును పిచికారి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి వెంకటేష్, రాస్ మహిళ వికాస్ ఫీల్డ్ ఆఫీసర్ లోకనాథం, రేవతి, రేఖ, క్లస్టర్ లీడర్లు మీనా, రేవతి, నందిని పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్పించిన పంచాయితీ కార్యదర్శి



**రేణిగుంట, అక్టోబర్ 8 ప్రభాతవార్త** గుంతలు తవ్వారు పూడ్చడం మరిచారు అనే శీర్షికతో వార్త దినపత్రిక నందు ప్రచురించిన కథనానికి పంచాయితీ కార్యదర్శి మాధవి స్పందించారు. పైప్ లైన్ లో కోసం తీసిన గోతులను కార్యదర్శి మాధవి పర్యవేక్షణలో పంచాయితీ కార్మికులతో జెసిబి ద్వారా బుధవారం పూడ్చారు. ఒడ్డిమిట్ట రహదారి నందు ఏర్పడిన సమస్య తొలగిపోయింది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వార్త దినపత్రికను, స్పందించిన పంచాయతీ కార్యదర్శి, కార్మికులను ఆ ప్రాంత ప్రజలు అభినందించారు.

## రైతుకి సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఎమ్మెల్యే

**భాకరాపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



చిన్నగొట్టిగల్లు మండలం చిట్టెచర్ల పంచాయతీ తుమ్మచేనుపల్లి పల్లికి చెందిన చలపతి తన పొలంలో వ్యవసాయపొలంలో విద్యుత్ ఘతానికి లోనై తీవ్రంగా గాయపడ్డాడు. అతను ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స చేసుకుని అప్పులపాల య్యాడు. స్థానిక టీడీపీ నాయకుడు సహదేవ రెడ్డి ఎమ్మెల్యే నాని కి చెప్పి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కొంత నగదును చెక్కు రూపంలో అందించారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివ కుమార్, మల్లేశ్వర, కృష్ణమూర్తి, రవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ప్రాచ్య పరిశోధన సంస్థను సందర్శించిన బృందం



**తిరుపతి విద్య,అక్టోబర్ 8 ప్రభాత వార్త:**

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పి. రామాంజనేయులు, నక్కా ఆనందబాబు,శ్రీ పి.విష్ణుకుమార్ రాజు,శ్రీ బి.రామాంజనేయులు సందర్శించారు.వారు వి సి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తో కలిసి సంస్థను చూశారు. సంస్థలో భద్రపరచబడిన ప్రాచీన రాతప్రతులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.తాళపత్ర , కాగితప్రతుల్లో నిక్షిప్తం చేసిన జ్ఞానసంపదను, లిపులు,అందమైన అక్షరాలు తీర్చడంలో మన ప్రాచీనులు కనబరచిన నైపుణ్యాన్ని సంస్థ సంచాలకులు ఆచార్య పి. సి. వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. మన ప్రాచీన జ్ఞానాన్ని సంరక్షిస్తున్న సంస్థ అభివృద్ధిని,నవీనీకరణను ప్రపంచం అంతా తెలుసుకునేలా ప్రచారం చేయాలని కోరారు.ప్రతి పాఠశాలలో ఈ తాళపత్రాల గొప్పదనాన్ని తెలుసుకునే వీడియో రూపొందించాలని సంచాలకులకు సూచించారు.

## పేర్ని నాని కాదు పాలేరు నాని

**తిరుపతి హెల్త్, అక్టోబర్ 8, ప్రభాత వార్త:**



పేర్ని నాని కాదు పాలేరు నాని అని మీడియా సమావేశంలో తిరుపతి జనసేన ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఎద్దేవా చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాని ఎవరి పాలేరులో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి పాలేరు నానికే కాదు మాజీ సీఎం జగన్ కూడా లేదన్నారు. పవన్ కళ్యాణ్ ఎక్కడ పర్యటిస్తున్నారో, ఏం చేస్తున్నారో పాలేరు నానికేం తెలుసు అన్నారు. దేశ రాజకీయాల్లో పవన్ అవసరం ఎన్డీఏలో కీలకంగా ఉందన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే బందరు బస్టాండ్‌లో నాని నాలుక కోస్తామని హెచ్చరించారు. సుగాలి ప్రీతి కేసు విచారణ గత ఐదేళ్లలో కానిస్టేబుల్‌కు కూడా ఇవ్వలేదని, 5 ఏళ్ల వైసీపీ పాలనలో నకిలీ మద్యం పట్టుకున్నారా అని, ఒక్కరిపైనైనా కేసు పెట్టారా...? కూటమి ప్రభుత్వం వచ్చాక సిబిఐకి ఇచ్చిందన్నారు.

## డ్యూడ్‌ను విజయవంతం చేయండి: హీరో ప్రదీప్

**తిరుపతి విద్య, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



మైత్రి మూవీ మేకర్స్ ఆధ్వర్యంలో రూపొందింది డ్యూడ్ చిత్రం,ఈనెల 17న విడుదలవుతుందని దాన్ని జయప్రదం చేయాలని ప్రేక్షకులకు ఆ చిత్ర హీరో ప్రదీప్ రంగనాథన్ పిలుపునిచ్చారు.ఆ చిత్ర ప్రమోషన్ లో భాగంగా బుధవారం తిరుపతికి వచ్చిన ఆయన స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగు, తమిళ్ ప్రేక్షకులు తన చిత్రాలను ఆదరించి, విజయవంతం చేస్తుడడం అభినందనీయమని వారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు.ఈ నెల 17న విడుదలవుతున్న డ్యూడ్ చిత్రం యువతను బాగా ఆకర్షిస్తుందని,ఇది కుటుంబ కథా చిత్రం అన్నారు.ఎమోషనల్, థ్రిల్లింగ్,ఎంటర్టైన్మెంట్ కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందించామని,ఇది తప్పకుండా ప్రాక్షకుల అభిరుచులను అందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అభిమానులు ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం తిరుపతిలోని పలు ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ చిత్ర బృందం పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో రబీ విత్తన దినోత్సవం

**తిరుపతి విద్య, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,తిరుపతిలో విత్తన దినోత్సవ కార్యక్రమం జరిగినది. డాక్టర్ వి.సుమతి,పరిశోధన సహసంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి అధ్యక్షత వహించారు.విత్తన దినోత్సవ కార్యక్రమము యొక్క ఆవశ్యకతను రైతులకు తెలియజేశారు.అధిక దిగుబడినిచ్చేటువంటి వివిధ పంటలకు సంబంధించిన రకములను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు. ఈనాటి కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి శాస్త్రవేత్తలు, వ్యవసాయ పరిశోధన స్థానం,పెరుమాళ్ళపల్లి శాస్త్రవేత్తలు అలాగే తిరుపతి,చిత్తూరు జిల్లా రైతాంగం పాల్గొన్నారు. ఈనాటి విత్తన దినోత్సవము కార్యక్రమంలో డాక్టర్ కే. జాన్,ప్రధాన శాస్త్రవేత్త,విత్తన ప్రాముఖ్యత ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. వేరుశనగ విత్తనోత్పత్తిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించాల్సిన మెలకువలు గురించి డాక్టర్ బి.రూపేష్ కుమార్ రెడ్డి,సీనియర్ శాస్త్రవేత్త మరియు జెడ్. ఎస్. పి. ఓ వివరించారు . చీడపీడలు గురించి వాటి నివారణ చర్యలు గురించి డాక్టర్ టి. మురళీకృష్ణ,ప్రధాన శాస్త్రవేత్త,కీటక శాస్త్రం, డాక్టర్ .కే విశ్వనాథ్, ప్రధాన శాస్త్రవేత్త,తెగుళ్ల విభాగము వారు రైతులకు అర్థమయ్యేలా వివరించారు. రైతులకు మినుములో టీబీజీ 104 , 129 అలసందలో టి.పి.టి.సి.29 రకము, అనపలో టి.ఎఫ్.బి2, రాగిలో వకుల తిరుమల రకాలను అందించారు.

## శ్రీకాళహస్తిలో డివిజన్‌స్థాయి సెలక్షన్స్ గేమ్స్ అకాడమి



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో దర్శ్ బ్యాడ్మింటన్ ఆకాడమిని ప్రారంభించారు. డివిజనల్ స్థాయి సెలక్షన్స్ గేమ్స్ నిర్వహణకు కొత్త అకాడమిని ఏర్పాటు చేసారు. బుధవారం దర్శ్ ఆకాడమి చైర్మెన్ జి.సుధాకర్ ప్రారంభించారు. శ్రీకాళహస్తిలో బాడ్మింటన్ క్రీడాకారులు అధికంగా ఉన్నారని, అయితే వారికి సరైన కోచింగ్ లేకపోవటంతో రాణించలేకపోతున్నారన్నారు. అందుకే డివిజనల్ స్థాయి సెలక్షన్స్ గేమ్స్ అకాడమిని ఏర్పాటు చేసామన్నారు.అకాడమిని ప్రారంభించిన సందర్భంగా చైర్మెన్ జి.సుధాకర్ మాట్లాడుతూ దేహధారుడ్యానికి మంచి అలోచనలకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. స్కూల్స్ గేమ్స్ కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ డివిజినల్ స్థాయి అకాడమిని ఏర్పాటు చేసి బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. డివిజన్‌స్థాయి పోటీల్లో గెలుపొందిన వారు ఉమ్మడి చిత్తూరుజిల్లా జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమాల్లో ఎపిటిఎఫ్ తిరుపతిజిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, పిజికల్ డైరెక్టర్లు హేమకుమార్, లోకనాథం,సురేష్,,దర్శ్ బ్యాడ్మింటన్ ఆకాడమి కోచ్ పవన్ కుమార్ వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంపై జగన్ విమర్శలు గురువింద సామెత

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** రాష్ట్రంలో నకిలి మద్యం సరఫరాతో వేల మంది ప్రాణాలు బలిగొని, లక్షల కోట్లు దోచుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మొలకల చెరువు నకిలి మద్యంపై మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు, గురువింద సామెతను గుర్తుకు తెస్తుందని తెలుగుదేశం నాయకులు ధ్వజమెత్తారు. రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహాక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నకిలికి చిరునామా జగన్ మోహన్‌రెడ్డి అని వారు ధ్వజమెత్తారు. అన్నమయ్య జిల్లా మొలకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారికేంద్రం కేసులో పోలీసులు 14 మంది మీద కేసులు నమోదు చేసారని 10మందిని అరెస్టు చేసారని వివరించారు. ఈ మీడియా సమావేశంలో మిన్నల్ రవి, ఉమేష్‌రావు,బీమాల భాస్కర్‌ముదిరాజ్, వజ్రం కిషోర్, డివినారాయణ, కోట చంద్రశేఖర్,, మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు టౌన్‌బ్యాంకు పాలకమండలి ప్రమాణస్వీకారం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి కో ఆపరేటివ్‌టౌన్‌బ్యాంకుకు నామినేటేచేసిన పాలకమండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ ఖాదర్‌బాషా మంగళవారం తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడ్డ వారి సేవలను గుర్తించి నామినేటెడ్ పదవులపై అవకాశం కల్పిస్తున్నారని ఖాదర్‌బాషా వివరించారు.ఈ నేపధ్యంలో కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు పాలకమండలి ప్రమాణ స్వీకారం ఈ నెల 10న ఏర్పాటు చేసినట్లు వివరించారు. సమావేశానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరౌతారని తెలిపారు. ఉదయం 10గంటలకు జయరామారావువీధిలోని మహేష్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## ఈ రోడ్లు ఏ నాగరికతకు నిదర్శనం?

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వేసిన రోడ్లు మీదనే రోడ్లు వేసిన ఘనత కల్గిన మున్సిపాలిటిలో నేడు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ముఖ్యంగా ఓటేరుకాలువ,నూర్ మస్‌జిద్,ఎస్‌డికె నగర్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. ఓటేరు కాలువ మొదట్లోనే రోడ్డు పెళ్ళలు పెళ్ళలుగా విరిగిపోయింది. సిమెంటు రోడ్డు కావటం పక్కనే ప్రధాన కాలువ ఉండటంతో వాహన చోదకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. దీనికి తోడు రోడ్డు మధ్యలో తవ్వకాలతో 'ఈ రోడ్లు ఏ నాగరికతకు చిహ్నాలు' అని జనం చర్చించుకుంటున్నారు.సాధారణంగా రోడ్లు మన నాగరికతకు చిహ్నాలని చెబుతుంటారు. కానీ శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో రోడ్ల మరమ్మత్తులు అన్ని ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ రాజకీయ పార్టీ ఆయా ప్రాంతాల నాయకులకు ఉపాధిగా మారింది. దాంతో రోడ్ల మరమ్మత్తులు జరిగే సమయంలో కూడా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించే పని లేదు.దాంతో పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. సొమ్ములు వెచ్చిస్తున్నారు కానీ ఫలితం దక్కటం లేదని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.



## దండి రాఘవయ్యను సత్కరించిన అంజూరు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యుడుగా నియమించబడిన కాపు సామాజిక వర్గానికి చెందిన జనసేన నాయకుడు దండిరాఘవయ్యను బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆయన కార్యాలయంలో సత్కరించారు. ధర్మకర్తల మండలి అనేది రాజకీయ పార్టీలకు అతీతంగా ఉంటుందన్నారు.శ్రీకాళహస్తీశ్వరుని సేవలో తరించటానికి అవకాశం రావటం పూర్వజన్మసుకృతమన్నారు. భక్తుల సదుపాయాలకు సంబంధించి స్పందించాలని సూచించారు. .ఈ కార్యక్రమాల్లో సురేష్, ఆవుల పాటి శ్రీనివాసులు,చాంద్‌బాషా, ఆశోక్‌కుమార్, తేజు,అంజూరు వెంకటేష్‌రాయల్, నాగేంద్ర,రాజా జపురుల్లా, అబ్దుల్లా, సెల్వ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తకు మాతృవియోగం: పరామర్శ

**తొట్టంబేడు,అక్టోబర్ 8 ప్రభాతవార్త**



తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త తాతయ్యకు మాతృవియోగం కల్గింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మలు అక్కడకు చేరుకొని మృతి చెందిన సుశీలమ్మ కు నివాళులర్పించారు. తాతయ్యను ఓదార్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు మునిరాజానాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు,రాఘవులు గ్రామతెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తవత్సలరెడ్డి లేని లోటు తీర్చలేనిది!

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి



మండలంలో దందోలు భక్తవత్సల రెడ్డి లేని లోటు తీర్చలేనిదని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మలు అన్నారు. తొట్టంబేడు మండలాన్ని సమర్థవంతంగా పరిపాలించిన దందోలు కుటుంబంలోని పెద్దలు ఇద్దరు మృతి చెందటం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు.శ్రీకాళహస్తి మండలంలో కంటిచూపుతో పరిపాలించిన ఘనత దందోలు కుటుంబానిది అన్నారు. ఆయన మృతి చెంది అప్పుడే ఏడాది కావటం బాధాకరమన్నారు.వారితో పాటు చెంచయ్యనాయుడు, కామేష్‌యాదవ్, కన్నలి ప్రతాప్,దామోదర్‌రెడ్డి,కుటుంబసభ్యులు పాల్గొన్నారు. దందోలు భక్తవత్సల రెడ్డి చిత్రపటానికి పూజలు జరిపి నివాళులర్పించారు.

## శివయ్య సేవలో కాపులకు గుర్తింపు

**శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి కూర్పులో కాపుసామాజిక వర్గానికి తగిన గుర్తింపు ఇవ్వటం అభినందనీయం అని మాజీ శ్రీకాళహస్తి మున్సిపల్ వైస్‌చైర్మెన్,మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు చిట్టివేలు జయగోపాల్ అన్నారు. మండలంలోని ముచ్చివోలు గ్రామంలో దండి రాఘవయ్యను కలసి సత్కరించారు. భక్తుల మనోభావాలకు గుర్తింపు ఇవ్వటానికి ధర్మకర్తల మండలి లో చొరవ చూపాలని జయగోపాల్ అన్నారు.

## నిత్యాన్న ప్రసాదానికి రూ.లక్ష విరాళం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. బుధవారం కడపజిల్లా వేంపల్లి వాస్తవ్యులు దేవదుర్గం నాగభూషణం కుటుంబసభ్యులతో జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిత్యాన్న ప్రసాదానికి రూ.లక్ష విరాళాన్ని చెక్కురూపంలో ఆలయ ఇఒ డి.బాపిరెడ్డికి అందించారు.వారికి ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందించారు.

# తిరుపతి డివిజన్

## రైతుబజారులో రైతులే కూరగాయలు విక్రయించుకోవచ్చు

**–శ్రీనివాసపురంలో రైతుబజారును ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతిరూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** రైతులు పండించిన కూరగాయలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుబజారులో విక్రయించుకోవచ్చునని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. బుధవారం తిరుపతిరూరల్ మండలం శ్రీనివాసపురంలో ఆధునిక వసతులతో కూడిన రైతు బజారును ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము పండిన కూరగాయలు, ఆకుకూరలను గిట్టుబాటు ధరలకు వినియోగదారులకు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించరాని సూచించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రైతులకు గిట్టుబాటు ధరలను కల్పిస్తూ, ఎప్పుడు రైతులకు అండగా ఉంటుటందని తెలిపారు. చిన్న, సన్నకారుల రైతులు పండించిన కూరగాయలను నేరుగా రైతుబజారులో విక్రయించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ మౌనిక మునిశేఖర్, వైస్ చైర్మెన్ మునికృష్ణారెడ్డి, పుదిపట్ల సర్పంచ్ బడి సుధా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## భూస్వాములు రీ సర్వేని సద్వినియోగం చేసుకోండి

**సత్యవేడు, అక్టోబరు 8 ప్రభాతవార్త:** సత్యవేడు మండల కేంద్రంలోని వ్యవసాయ భూములకు బుధవారం సర్వేయర్ సతీష్, వీఆర్వో సుధా బృందంతో కలసి రీసర్వే ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులు సర్వే సమయంలో నోటీసుల తారీక్ ప్రకారం వారి వారి వ్యవసాయం పొలం వద్దకు హాజరు కావాలన్నారు. రైతు సర్వే సమయంలో హాజరు కాకపోతే సరిహద్దులు తారుమారయ్యే అవకాశం ఉందే అన్నారు. బుధవారం సత్యవేడు పట్టణంలోని శివాలయ పరిసర ప్రాంతాల్లో సర్వేను ప్రారంభించి హాజరైన రైతులకు మొదటగా సర్వేపై అవగాహన పరచారు. కార్యక్రమంలో వీఆర్వో సుధ, త్రివేణి, సురేష్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ఐటీఐ విద్యార్థులకు కష్టపడే మనస్తత్వాన్ని కలిగించాలి

**విజయపురం, అక్టోబరు 8 ప్రభాతవార్త:**

ఐటీఐ విద్యార్థులకు కష్టపడే మనస్తత్వాన్ని కలిగించేందుకు శిక్షణ అధికారులు కృషి చేయాలని పారిశ్రామిక ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం విజయపురం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ భైరవుడు అధ్యక్షతన పలువురు పారిశ్రామిక ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిక్సన్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మిపతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతో పాటు కష్టపడి పనిచేసే విధానం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. అమరరాజా కంపెనీ సీనియర్ మేనేజర్ వెంకటరమణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసి వారిలో నైపుణ్యతను పెంపొందించాలన్నారు. ప్రగతి పవర్ సొల్యూషన్స్ అధినేత జిల్లేడు బాలాజీ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉన్నతమైన ఆశయాలతో తమ జీవన విధానాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఐటీ విద్యార్థులకు తగు సలహాలను సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఉప శిక్షణ అధికారులు మునికృష్ణయ్య, లలిత, పలువురు శిక్షణ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహా సభలను విజయవంతం చేయాలి



**కేవీబీ పురం, అక్టోబరు 8 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలో 13,14 తేదీల్లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ గతంలో కార్మికులు సమస్యల మీద పోరాటం చేసిన ఘనత సీఐటీయూ కార్మికుల సమస్యలమీద రూపొందించుకుని పెద్ద ఎత్తున పోరాటానికి రూపొందించాలని జిల్లా మహాసభ జరుగు తుందనితెలియజేశారు.కార్యక్రమంలోఆశకార్మికులు రాధిక, మానస రాణి తదితరులు పాల్గొంటా రన్నారు.

## నిబంధనల పేరుతో పారిశుద్ధ్య కార్మికులను తొలగించరాదు

**– ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి**



**తిరుపతి హెల్త్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** పారిశుధ్య విభాగంలో పారిశుధ్య కార్మికులకు విద్యార్హత 8వ తరగతి 50 సంవత్సరాలు దాటిన వారిని తొలగించాలని, సూపర్వైజర్లకు డిగ్రీ విద్యార్హతగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు టెండర్లలో నిబంధన పెట్టి ఉన్నారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించరాదని, పదవి విరమణ వయస్సు 60 సంవత్సరాలు పరిగణలో తీసుకొని వారిని కొనసాగించాలి, కొత్తగా చేరే కార్మికులకు 50 సంవత్సరాల నిబంధన పాటిస్తే అభ్యంతరం లేదన్నారు. శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల, ఎస్‌విఆర్‌ఆర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి తిరుపతి నందు. టెండర్ నిబంధనల పేరుతో 50 సంవత్సరాల వయస్సు దాటిన వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తుండటంతో పారిశుధ్య కార్మికుల్లో అలజడి నెలకొంది. గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్న తమను వయస్సు కారణాలతో ఎలా తొలగిస్తారని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 18600 రూపాయిలు, సెక్యూరిటీ సిబ్బందికి 18600 రూపాయి లు జీతాలు పెంచడం కొంతవరకు వెసులుబాటు సంతోషమేనన్నారు. పనిచేస్తున్న కార్మికులను తొలగించ రాదని, వారిని కొనసాగించాలని కోరారు.

## స్విమ్స్ వైరాలజి విభాగంలో

**రిసెర్చ్ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం**

**తిరుపతి హెల్త్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

స్విమ్స్ వైరాలజి విభాగంలో రిసెర్చ్ అసిస్టెంట్ ఒక తాత్కాలిక కాంట్రాక్ట్ పోస్ట్ కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్విమ్స్ రిజిస్ట్రార్ తెలిపారు. ఈ నెల 14వ తేది మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల లోపు పాత డైరెక్టర్ ఆఫీస్, కమిటీ హాల్ నందు అర్హత కలిగిన దరఖాస్తుదారులు పూర్తి చేసిన అవసరమైన అన్ని పత్రాలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. దరఖాస్తు ఫారం వెబ్ సైట్ హెచ్‌టిటిపిఎస్://ఎస్‌విఐఎంఎస్‌టిపిటి.ఏపి.నిక్.ఇన్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని రిజిస్ట్రార్ తెలిపారు. అభ్యర్థులు 40 వయస్సు లోపు ఉండాలని, మైక్రో బయోలజీ, వైరాలజీ అండ్ బయో టెక్నాలజీ నందు పిజి చేసి ఉండాలని రిజిస్ట్రార్ తెలిపారు.

## జిఎస్‌టి తగ్గింపులను ప్రజలకు తెలియజేయండి

**పాకాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త** జిఎస్‌టి 2.0 ద్వారా చేపట్టిన తగ్గింపులను ప్రజలకు తెలియజేయాలని పాకాల ఎంపీడీఓ వాసుదేవ రావు విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్‌టి 2.0పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిఎస్‌టి 2.0 వలన రాష్ట్ర ప్రభుత్వానికి 8 వేల కోట్లు రూపాయల ఆదాయం తగ్గుతున్నా అది ప్రజలకే చేరుతున్నందున రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది లేదని ముఖ్య మంత్రి చంద్రబాబు తెలియజేశారన్నారు. ముఖ్యమైన ఔషధాల పై జిఎస్‌టి సున్నాశాతం, వ్యవసాయ రంగ వస్తువులపై తగ్గిన పన్నులు గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌వి. రమేష్ కమార్, కన్వీనర్ డా. మాశిలామణి అధ్యాపకులు చిట్టికలావతి




, ఈశ్వర బాబు, రమణమ్మ, మహబూబ్ బాషా, డిల్లీ ప్రసాద్, సచివాలయ సిబ్బంది రాజేష్, అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక టిప్పర్లు పట్టివేత

**సత్యవేడు, అక్టోబరు 8 ప్రభాతవార్త:**



పట్టణంలోని ఊత్తుకోట మార్గంలో ఎన్‌ఎం కండ్రిగ క్రాస్ వద్ద తమిళనాడుకు అక్రమంగా తరలిపోతున్న రెండు ఇసుక టిప్పర్లను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. పుత్తూరు డీఎస్పీ రవికుమార్ ఆదేశాల మేరకు సీఐ మురళీనాయుడు సూచనల మేరకు మంగళవారం రాత్రి ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్‌ఎం కండ్రిగ మలుపు వద్ద రెండు టిప్పర్లను ఆపి తనిఖీచేయగా ఇసుక బయటపడింది. ఇందుకు సంబంధించి ఎటువంటి రికార్డులు లేకపోవడంతో రెండు ఇసు టిప్పర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి రాజంపేటకు చెందిన టిప్పర్ల డ్రైవర్లు వెంకటేశులు, రహంతులను అదుపులోకి తీసుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION CHITTOOR
I.A.No. 552 of 2024
O.S.No. 206 of 2015

Between
The Punjab National Bank (a Government of India undertaking) rep. by its Senior Branch Manager ....Petitioner
And:-
M/s Sri Sai Bajali Agencies, rep. by its Proprietor, V.Bhaskar Naidu and 5 others. ...Respondents

NOTICE TO THE RESPONDENTS 1, 2 AND 5

To
**R1) M/S Sri Sai Balaji Agencies,** rep. by its Proprietor, V.Bhaskar Naidu S/o V.Munaswamy Naidu,
**R2) K.Suguna** W/o V.Bhaskar Naidu,
**R5) V.Bhaskar Naidu** S/o V.Munaswamy Naidu,
All are residing at D.No. 170, New Balaji Colony, AIR Bye Pass Road, Tirupati, Chittoor District.
Sirs/Madam,
Please take notice that the above **I.A.No.552/2024** filed by the petitioners for passing of final decree as per the terms of the preliminary decree dated **23-02-2023** in **O.S.No.206/2015**, stands posted to **29-10-2025** for your appearance. Therefore, please be present either by person or through your advocate before the above court by **10-30 A.M. on 29-10-2025** and file your counters if any in the above mater without fail, otherwise, the above matter will be decided ex-parte.

Sd/- **U.SESHADRI NAIDU**
Advocate for Petitioner
Place: Chittoor Date: 07-10-2025

## న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి

**- భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక సభ్యుల డిమాండ్**



గూడూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించిన న్యాయ వాది రాకేష్ కిషోర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక సభ్యులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని అత్యున్నత న్యాయస్థానంలో రెండు రోజుల క్రితం సుప్రీం కోర్టు సీజేఐ బీఆర్. గవాయ్‌పై దాడికి యత్నించడాన్ని భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక తరపున తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. అనంతరం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సమన్వయకర్త షేక్ జమాలుల్లా, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, సీపీఎం నాయకులు జోగి శివ కుమార్, ఎంబేటీ చంద్రయ్య, జీలానీ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఇంగిలాల భాస్కర్, పట్టణ కార్యదర్శి ఎండి. గౌస్ బాషా, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరమ్ జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, మాల మహానాడు జిల్లా నాయకులు పల్లి కోటేశ్వరరావు రావ్, బీఎస్పీ, ఎంఆర్పీఎస్ నాయకులు మంద రవి, ఈశ్వరయ్య, కాంగ్రెస్, బీఎస్పీ, నాయకులు, మైనారిటీ నాయకులు, దూదేకుల సంఘం నాయకులు పర్వతాల శ్రీనివాసులు గౌడ్, షేక్ ఇబ్రహీం, గుంటమడుగు వెంకటరాజు, ఎల్వీ. సుబ్బయ్య, వేమయ్య, షంషుద్దీన్ భాయ్, వేము, అశోక్, జలీల్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**- వైసిపి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మస్తాన్ యాదవ్**



వెంకటగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన సందర్భంగా డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నాయకులు సత్కరించారు. మస్తాన్ యాదవ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాంకుమార్‌రెడ్డి సూచించారు. అందర్నీ కలుపుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలయ్య, పట్టణ పార్టీ కానీ నాకు ప్రసాద్ రెడ్డి, నాయకుడు హరికృష్ణ, సతీష్, వెంకటేశ్వర్లు తదితరులు సత్కరించారు.

## యువ ఇంజినీర్లు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి




కోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : యువ ఇంజినీర్లు పారిశ్రామికవేత్తలుగా రాణించాలని, మరెంతోమందికి ఆయా పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని మేనేజింగ్ డైరెక్టర్ నోవా టెక్ టైటానియం ప్రాసెస్ ఎక్విప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సత్యనారాయణ అన్నారు. బుధవారం కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఇడి సెల్ విభాగం ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ అనే అంశంపైన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యార్థులకు శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని చెప్పారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కావలసిన అంశాలను, కొత్త ఆలోచనలను, వాటిని అమలు చేసే విధానాలను, విలువైన సూచనలు అందజేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్‌లో పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త సత్యనారాయణ అనుభవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త సత్యనారాయణ స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలుగా ఎదిగి తద్వారా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించి దేశంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇడి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీహరిరెడ్డి, ఇడి సెల్ కోఆర్డినేటర్ ఆర్.మహేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త: సూళ్లూరుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలు, పురుషులకు పంచెలు బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు రాయలసీమ జోనల్ కమిటీ సభ్యులు మాబాషా తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆవుల రమణ, హరిబాబు, ఆవుల దాసు, కోటి యాదవ్, హరి, సూరి, పద్మజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని విక్రమ్ సారాభాయ్ నగర్, ఆర్యభట్ట నగర్, అయ్యప్ప నగర్, ఉల్లాసపడవ ప్రాంతాల్లో మౌలిక వసతులు లేక అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కమిషనర్ కె.చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ సమస్యలను ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యంరెడ్డి, శంకరయ్య, సాంబశివయ్య, మనోహర్, చెంగయ్య, కృష్ణ కనకరాజు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన మున్సిపల్ ఛైర్మన్



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మున్సిపల్ ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా కలిశారు. జగన్ మోహన్‌రెడ్డి క్షేమ సమాచారాలను శ్రీమంత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పనిచేసి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని శ్రీమంత్‌రెడ్డిని జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

## పేర్నాటికి భరోసాతో కార్యకర్తల్లో జోష్!

కోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త: వైసీపీ సిఇసి సభ్యులుగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి కీలక పదవి రావడంతో ఈ ప్రాంతంలో కార్యకర్తల్లో జోష్ కనిపించింది. మంగళవారం శ్యాంప్రసాద్‌రెడ్డి కోట మండలంలో పర్యటన సందర్భంగా తీరప్రాంత గ్రామాలతో పాటు వందలాది మంది కార్యకర్తలు తరలి రావడంతో ఆ పార్టీలో నూతనోత్సాహం నెలకొంది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు వైసీపీ ఈ ప్రాంతంలో నిస్తేజంగా ఉండిపోయింది. ఈ క్రమంలో కోట మండల మాజీ జడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు రావాల్సిన డబ్బుల గురించి అధికారులను అడిగితే అతనిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని ఆ పార్టీ కార్యకర్తలు శ్యాంప్రసాద్‌రెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో శ్యాంప్రసాద్‌రెడ్డి తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే పోలీసుస్టేషన్‌ను ముట్టడిస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడంతో వైసీపీ శ్రేణుల్లో ధైర్యం, నూతనోత్సాహం కనిపించింది.

## టిడిపి పరిశీలకులు జెన్నికు ఎమ్మెల్యే పరామర్శ



వెంకటగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణయ్య తల్లి జన్ని పిచ్చమ్మ ఇటీవల పరమపదించడంతో ఆ చిత్రపటానికి ఎమ్మెల్యే కురుగొండ్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమణయ్యను పరామర్శించారు.

## పంచాయతీల అభివృద్ధిపై దృష్టి పెట్టండి



వెంకటగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: పంచాయతీల అభివృద్ధికి చెత్త నుండి నిధులు సమకూర్చుకోవచ్చని రిసోర్స్ పర్సన్ బాలకృష్ణ తెలిపారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధికి పురోగతిపై సూచికపై సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో వచ్చే చెత్తాచెదారాన్ని సేకరించి వాటి ద్వారా కంపోస్టు ఎరువులను తయారు చేసి ఆదాయం పొందచ్చని సూచించారు. గ్రామాల్లో అనేక రకాలుగా పంచాయతీల అభివృద్ధికి నిధులు చేకూర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనుజారెడ్డి, ఎంఈఓ బాబయ్య, డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడాలపై దృష్టి సారించాలి : జడ్జి విష్ణువర్మ



వెంకటగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ చూపాలని జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ తెలిపారు. తారకరామ స్టేడియంలో గత మూడు రోజులనుండి జరుగుతున్న ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ మ్యాచ్‌లలో భాగంగా వెంకటగిరి మరియు బెంగుళూరుకు మధ్య జరిగిన 6 మ్యాచ్‌లకు గాను వెంకటగిరి క్రికెట్ టీం 60తో బెంగుళూరు టీంను క్లీన్ స్వీప్ చేసి అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంది. విద్యార్థి దశ నుండే క్రీడల్లో రాణించాలని సూచించారు. విజేతలకు మెజిస్ట్రేట్ విష్ణు వర్మ, సిఐ ఏవి రమణ బహుమతులు పంపిణీ చేశారు.

## ప్రకృతిలో ప్రతి ఒక్కటి కాపాడుకోవాలి



దొరవారి సత్రం, అక్టోబర్ 8 ప్రభాతవార్త: ప్రకృతిలోని జంతువులు, పక్షులు, జీవరాసులు వంటి వాటితో పాటు అడవులను కాపాడుకుంటేనే సకాలంలో వర్షాలు కురవడమే కాకుండా వాతవరణం సమతుల్యతగా ఉంటుందని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ సౌజన్యా అన్నారు. బుధవారం పక్షుల కేంద్రంల స్థానిక వన్యప్రాణి విభాగం అధికారులు ఏకొల్లు గ్రామ పరిధిలోన జిల్లా పరిషత ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేచర్ క్యాంప నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ప్రకృతి, వలస విహంగాలు, ఆడువుల వంట వాటి గురించి ప్రతి విద్యార్థి తెలుసుకుంటే వాటి విలువ, ప్రత్యేకత గురించి తెలుస్తుందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ బాలయ్య, ఉపాధ్యాయుడు లక్ష్మీపతిరావు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విభజనపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

బాలాయపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: వెంగమాంబపురం గ్రామ పంచాయతీ నుండి అక్కసముద్రం గ్రామ పంచాయతీగా విడదీయుటకు ప్రజల నుండి అభిప్రాయాలు తెలుసుకొనుటకు ఈ నెల 9న ఉదయం నుండి వెంగమాంబ పురం గ్రామ పంచాయతీ కార్యాలయములో అత్యవసర బహిరంగ గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి దయాకర్ తెలిపారు. అభ్యంతరాలు, సూచనలు తెలుపుటకు గ్రామస్తులు, అధికారులు, యం.పి.టి.సి సభ్యులు, సర్పంచులు, ఎ.యస్.ఓ, పంచాయతీ కార్యదర్శులు, జెడ్పిటిసి, ఎంపిపిలు హాజరు కావాలని కోరారు. ఇప్పటి వరకు అంబలపూడి, సుబ్రమన్యం, మేల్చురు, సిసి కండ్రిగ, గాజులపల్లి గ్రామాలలో కూడా పంచాయతీలు చేసేందుకు గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపిడిఓ డి.నారాయణ నారాయణ చెప్పారు.

## యువకుడు ఆత్మహత్య!

కోట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలం చిట్టేడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త అనిల్ (36) మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆ మేరకు కుటుంబ సభ్యులు తిరుపతిలోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం అతను మృతిచెందాడు. గ్రామంలో అప్పులు చేసినందున పలువురు బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రెండు రోజుల పాటు భారీ వర్షాలు... అప్రమత్తంగా ఉండండి



గూడూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త : పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు రాబోయే రెండు రోజుల పాటు భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు సంభవించే అవకాశం వున్నాయని అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌డిపిఓ పి. గీత తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు అత్యవసరమైన సందర్భాల్లో తప్ప బయటకు వెళ్లకండని సూచించారు. మెరుపులు ఉన్న సమయంలో మొబైల్ ఫోన్లు లేదా ఎలక్ట్రిక్ పరికరాలు ఉపయోగించవద్దు. విద్యా సంస్థలు వారు కూడా వర్షపాతం తగ్గిన తరువాత విద్యార్థులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చాలి.

## నెల్లిపట్ల అడవిలో ఎర్రచందనం దుంగలు!



పలమనేరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: బైరెడ్డిపల్లె మండలం నెల్లిపట్ల అటవీ ప్రాంతంలో బుధవారం రెండు ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. సుమారు రూ.5 లక్షల విలువచేసే ఈ దుంగలను గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా దాచడానికి తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పలమనేరు అటవీశాఖ సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్, ఎఫ్ఆర్ఓ నారాయణ, సెక్షన్ ఆఫీసర్ రమేష్ సిబ్బందితో వెళ్ళి ఈ దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నెల్లిపట్ల అడవిలో ఎర్రచందనం తోటలు గానీ చెట్లుగానీ కనీసం ఆనవాళ్ళు కూడా లేవు. ఈ ప్రాంతం తమిళనాడు సరిహద్దులో ఉండడంతో ఎవరైనా తమిళనాడుకు చెందిన స్మగ్లర్లు దూర ప్రాంతాల నుండి ఈ దుంగలను రహస్యంగా తీసుకు వచ్చారా అని అధికారులు ఆరా తీస్తున్నారు. ఎర్రచందనం దుంగల స్మగ్లింగ్‌లో పలమనేరు పరిసర ప్రాంతాల్లోని ఎవరైనా బడా నేతల హస్తం ఉందా అన్న అనుమానాలు కూడా వెలువడుతున్నాయి.

వార్తకు స్పందన

## పశువుల నీటితొట్టెలపై వివరాలు సేకరించండి : ఎంపిడిఓ



పాలసముద్రం. అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని మణిపురం ఎస్టీ కాలనీకి వెళ్లే దారిలో కనికలమ్మ గుడి వద్ద పశువుల కోసం తొట్టి నిర్మించారు. ఆ తొట్టికి ఎలాంటి నీటి సౌకర్యం లేకపోవడంతో ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షపు నీరు నిలువ ఉండి కలుషితమైన నీటికీ సంబంధించి గత సోమవారం వార్తను ప్రచురించడం జరిగినది. వార్తకు స్పందించి మండల అభివృద్ధి అధికారి వెంటనే అన్ని తొట్టుల నుండి కలుషితమైన నీరు తొలగించి శుభ్రపరిచి శుభ్రమైన నీటిని నింపాలని ఆదేశించారు.

## ఏరియా ఆసుపత్రిని దేవస్థానంకు... అనుబంధం చేస్తాం!

**-శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి**




శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చేసి చుట్టుపక్కల ఉన్న ప్రజలకు అవసరమైన వైద్యసేవలను మెరుగుపరచటానికి కృషి చేస్తున్నామని ప్రణాళికలు రూపొందించినట్లు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏరియా ఆసుపత్రికి హైదరాబాదుకు చెందిన మ్యాచ్ ఎంటర్‌ప్రైజస్ సంస్థ యజమాని రాజు ఆసుపత్రి భారీ విలువ కల్గిన ఫర్నిచర్ కంప్యూటర్లను అందించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మంచి నిర్ణయాలకు దాతల సహకారం ఎప్పుడూ ఉంటుం దని వివరించారు. నేడు రాజు రూ.10లక్షల విలువ చేసే ఫర్నీచర్‌ను ఇవ్వటం మొదటి సారి కాదని, గతంలో కూడా విరాళాలు ఇచ్చారని ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలకు కేంద్రమైన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ఆసుపత్రిని తిరుమల తిరుపతి దేవస్థానం సారధ్యంలో నిర్వహిస్తున్న రుయా, స్విమ్స్ తరహాలో తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇక్కడ రోగులకు, అటెండర్లకు దేవస్థానం భోజనాలు అందిస్తుందన్నారు. ఆసుపత్రిని దేవస్థానంకు అనుబంధం చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ప్రకటించారు. వైసిపి హయాంలో ఈ ఆసుపత్రి అభివృద్ధికి కోట్లు వెచ్చించారని కానీ, నాసిరకం పనులతో గందరగోళం చేసారని, అయితే ఆ పనులను మళ్ళీ జరిపించుటకు వైద్యశాఖను కోరామన్నారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలోని డయాల్సిస్ కేంద్రాన్ని మరింత అభివృద్ధి పరచుటకు వైద్య ఆరోగ్య శాఖను కోరినట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తి సన్నిధి వీధిలో దేవస్థానం సారధ్యంలో యాత్రికుల సదుపాయంగా షెడ్డు వేయిస్తే, దానిపై మాజీ ఎంఎల్ఏ విమర్శలు గుప్పించటం తగదన్నారు. మల్టీ కాంప్లేక్స్ కార్‌పార్కింగ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రితో చర్చించినట్లు ఎంఎల్ఏ తెలిపారు. రాజు ఫర్నీచర్, కంప్యూటర్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మణికి అందించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏ సతీమణి బొజ్జల రిషితారెడ్డి తెలుగుదేశం నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, చెంచయ్య నాయుడు, గోపీనాథ్, మల్లీశ్వరి, సుమతి, అభివృద్ధి కమిటి సభ్యుడు గరికపాటి రమేష్, మాజీ కౌన్సిలర్ బషీర్, మాజీ టౌన్‌బ్యాంక్ ఛైర్మెన్ డివి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 40 రోజుల హుండీ రాబడి రూ.2.18కోట్లు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని హుండీ రాబడి నెల నెలా పెరుగుతుందని, భక్తులు హుండీల్లో సమర్పించే కానుకలు గణనీయంగా వస్తున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి తెలిపారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను లెక్కించామని 40రోజులకు సంబంధించి రూ.1,18, 65,233లు వచ్చిందని వివరించారు. అలాగే బంగారం 134 గ్రాములు వచ్చిందన్నారు. వెండి నాగపడగల రూపంలో 698కిలోల 500 గ్రాములు వచ్చిందని తెలిపారు. విదేశీ కరెన్సీ 151నోట్లు వచ్చిందని ఇందులో అమెరికా, మలేషియా, ఆస్ట్రేలియా, సింగ్‌పూర్, కెవైట్, ఇంగ్లాండ్ కేనడా కరెన్సీ వచ్చిందన్నారు. లెక్కింపును మందుకొట్టు మండపంలో నిర్వహించామన్నారు. ఈ లెక్కింపుల్లో ఇఓతో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, దేవస్థాయశాఖ ఎసి ఫణికుమార్, ఆలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, భ్రమరాంబికా సేవకులు పాల్గొన్నారు.

## ఎస్వీయు వైస్‌ఛాన్సలర్‌గా నర్సింగ్‌రావు



తిరుపతివిద్య, అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ తాత నర్సింగ్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారిచేశారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



తిరుపతి విద్య, అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ లోని సోషల్ వర్క్ విభాగము, సైకాలజీ విభాగం, మహిళా అధ్యయన కేంద్రం, సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఉషా ఆర్థిక సహకారంతో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని మహిళా వర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలోని డ్రితి హాలు లో బుదవారం ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమా మాట్లాడుతూ శారీరిక భావోద్వేగ సామాజిక మరియు ఆలోచన సామర్థం మానసిక ఆరోగ్యానికి నాలుగు మూల స్తంభాలని పేర్కొన్నారు. నింహాన్స్ బెంగళూరు నుండి ప్రొఫెసర్ శేఖర్ మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ మానసిక ప్రతిస్పందన అన్న అంశం పైన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రజిని, మిస్టర్ ఎం. సంజయ్, సోషల్ వర్క్, సైకాలజీ విభాగం మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే



విజయపురం, అక్టోబరు 8 ప్రభాతవార్త: వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చ డానికి రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి 20 వేలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం లోని సీఎం చంద్ర బాబు నాయుడుకే దక్కుతుందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. నగరి ఏఎంసీ కార్యాలయ ఆవరణలో బుధ వారం జరిగిన వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ సభ్యులు రైతులకు అండగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా సేవ చేయాలని సూచించారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు జరగడంతో పాటు వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు ధరలు భారీగా తగ్గాయని, దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఎమ్మెల్యే సమక్షంలో ఏఎంసీ ఛైర్మన్‌గా డి.రాజమ్మ, ఉప ఛైర్మన్‌గా రామూర్తి నాయుడు, డైరెక్టర్లుగా ఏ.దీప, డి.నరసింహులు, లక్ష్మి, గీర్వాణి, శకుంతల, నాగభూషణం రాజు, రవిరాజు, పి.హేమావతి, జగన్నాథం, ఎస్.అశోక్, పి.సులోచనల చేత ఏఎంసీ కార్యదర్శి సురేష్ బాబు, పదవీ ప్రమాణ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పాలకవర్గ సభ్యులు శాలువ కప్పి, గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏఎంసీ ఛైర్మన్ రాజమ్మ కుమారుడు లోకేష్‌రాజు చేతుల మీదుగా విజయవంతంగా జరిపించారు.

## తిరుమలేశుని సేవలో ఈఆర్‌సి ఛైర్మన్ పివిఆర్‌రెడ్డి

తిరుమల, అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి: శ్రీ వేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో ఏపిఈఆర్‌సి ఛైర్మన్ పి.వెంకటరామారెడ్డి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయనతోబాటు ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ పి.అయూబ్‌ఖాన్, ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, ఇఇ గంగాధర్‌రెడ్డి, డిఇఇ జయప్రకాశ్, ఎఇఇ వెంకటరమణ ఉన్నారు.

## మాజీ సి.యంని కలిసిన సర్పంచ్



తిరుపతిరూరల్, అక్టోబర్8 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డిని తిరుపతిరూరల్ లింగేశ్వర్‌నగర్ గ్రామ సర్పంచ్ ముసుకు కోటేశ్వరరావు కలిసారు. బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డిని కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ అధినేత ఆదేశించినట్టు సమాచారం.

**IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION), CHITTOOR**

S.O.P.No. 8 of 2025

**Between :**

**1. K.Kanyakumari @ S.Kumari @ Kumari Periswami,**
**2. K.Revathi, 3. B.Parvathi** **... Petitioners**

**And:**
**NIL,** **... Respondent**

**NOTICE**

To
Madam/Sir,

Please take notice that the petitioners 1 to 3 has filed above SOP to issue Succession Certificate in favour of the petitioners for recognize the petitioners as the legal heir of deceased Periswami Venkatachalam and Smt Kasthuuri Peiriswami in respect of fixed deposit and Savings Account which were deposit in the various Bank from concerned authority and the above petition is posted to 15.10.2025. If anybody have objection please be present on the said date before the said court at 10.30am. either in person or through an Advocate and to raise objections if any, failing which the matter will be decided as prayed by the petitioners in the above petition.

**SCHEDULE**

| S. No. Names | Bank Name | Account number | IFSC code | Amount |
|---|---|---|---|---|
| 1. Joint account of Periswami Venkatachalam and Kasthuri Periswami | Bank of India, Furniture Bazar, P.B.NUlashanagar, Maharastara, Mumbai | A/c No.007210110002348 | IFSC Code No. BKID 0000045 | 20,73,730.00 |
| 2. Joint account of Periswami Venkatachalam and Kasthuri Periswami | Canara Bank, Ulashanagar, Maarastara, Mumbai | A/c No.0213101108114 | IFSC Code No. CNRB0000213 | 3,40,868.00 |
| 3. Joint account of Periswami Venkatachalam and Kasthuri Periswami | Indian Bank | A/c No.6204216620 | IFSC Code No. IDIB000N124 | 7,70,236.00 |
| 4. Joint account of Periswami Venkatachalam and Kasthuri Periswami | The NaVjeean Co-op.Bank Ltd., | A/c No.4350062000004092 | IFSC Code No. ICIC00NVJUN | 1,77,321.00 |
| 5. Joint account of Periswami Venkatachalam and Kasthuri Periswami | State Bank of India | A/c No.11205786668 | IFSC Code No.632501 | 4,68,000.00 |
| 6. Joint account of Periswami Venkatachalam and Kasthuri Periswami | Canara Bank Chittoor Branch | A/c No. 085211017464 | IFSC Code No.CNRB0000852 | 13,695.00 |
| 7. Account of Periswami Venkatachalam | State Bank of India, Ullasanagar, | A/c No.10931364079 | IFSC Code No.SBIN0001202 | 1,00,000.00 |

**Hearing Date : 15.10.2025**

**M.Damodaram,**
Advocate, Chittoor, Cell: 9440221693